అడల్ట్స్ ఓన్లీ కథ A

# స్వప్నసుందరి

**దోరవేటి**

భర్త చిలిపి కోరిక వినడంతోనే ముందు బుగ్గలు ఎరుపెక్కాయి 'సునయన'కి. అంతలోనే ఆశ్చర్యపోయింది. 'దొంగ! ఎంత అమాయకంగా కన్పిస్తాడు? ఇన్ని ఆలోచనలున్నాయా, ఈ బుర్రలో!' అనుకుంటూనే అతని జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి గుండెలకు హత్తుకుంది.

''ఏవండీ! నాకలాంటి ఆశలేం లేవు. మన పరిస్థితి తెలుసు. మా ఆయనే బంగారం! ఇంతకు మించి వేరే బంగారం నాకక్కర్లేదు!'' అలా అంటుంటే ఆమె మేను పులకాంకురమైంది.

ఆ పరిష్వంగాన్ని కొంచెం సడలించుకొని ఆమె మొహంలోకి చూశాడు 'అర్క'. చిప్పిల్లిన ఆ కళ్ళు ఆ మాటలెంత లోతులుంచి వచ్చాయో చెప్పకనే చెబుతున్నాయి.


''సోనీ! ఐ నో యూ...వెరీ వెల్! కానీ, నేనీ కల నాకు పెళ్ళికాక ముందు నుండీ కంటున్నాను తెలుసా?'' సునయనను అలాగే పిలవడం అతనికలవాటు.

''వ్హాట్?'' అసలే పెద్దగా ఉన్న కళ్ళను మరింత విశాలం చేస్తూ, ఎదపై దాకా దుప్పటి లాక్కుంటూ ఆక్రోశించింది సునయన. తెలియని అనుమానమేదో శ్రీవారిని పరాయివాడిగా భ్రమింపజేసిందా క్షణం.

ఆ పరిస్థితికి విస్తుపోయాడు అర్క. ఆమె ఎందుకలా రియాక్టయ్యిందో అర్థం చేసుకునే ప్రయత్నంలో తలమునకలయ్యాడు.

ఇంకా అలా ఎంతసేపు కొట్టుకుంటాడోనని జాలిపడి ఆమె- ''అంటే, పెళ్ళికి ముందునుండీ ఎవ్వరి గురించో కలలు గంటున్నావన్న మాట'' అనుమానం ఏకవచనంలోకి దించింది.

ఆమె హావభావాలు పట్టించుకునే స్థితిలో లేడు అర్క, భార్య ఆ మాట అనడంతోనే ట్రాన్స్‌లోకెళ్ళిపోయాడు- ''ఎస్! నా కలల కాసారం! సౌందర్యలహరి, ప్రేమ సామ్రాజ్ఞి...క్రమం తప్పకుండా స్వప్నంలోకొచ్చేది. వెన్నను మించిన మార్దవం, వెన్నెలను మించిన అందంతో, చంద్రకిరణాల్లో స్నానం చేస్తూ, నా సరసనే..నేనే తానూగా..తానే నేనూగా..''



''షటప్!'' అంత గట్టిగా అరుస్తున్నట్లు అన్న తర్వాతగాని ఆమెకే అర్థం కాలేదు.

ఉలిక్కిపడ్డాడు అర్క.

''ఏం జరిగింది?'' అయోమయంగా చూశాడు.

''ఎవ్వరా సుందరి'' వత్తి పలికింది సునయన.

ఆమె కోపానికి కారణం తెలియగానే నవ్వాగలేదు అర్కకి. పడకుండానే- అదే పనిగా కితకితలు పెట్టినట్లు నవ్వసాగాడు.

''నేనింత సీరియస్‌గా అడుగుతుంటే అలా నవ్వుతావేంటి?'' మబ్బులు తొలగిపోతున్న భావన ఆమె మాటల్లో 'చురుకుదనాన్ని' తగ్గించింది.

''అదేంటో సోనూ...ఆ సుందరి మొహం ఎప్పుడూ నాకు కనిపించేది గాదు..కష్టపడి తెలుసుకొనేందుకు నేను ప్రయత్నిస్తే..కల చెదిరిపోయేది''

ఒకింత రిలాక్సయింది సునయన. కాని చిరుకోపం ఆమె మనసును వీడిపోలేదు- ''ఇంకా నయం- బొడ్డు కిందో, తొడమీదో, పుట్టుమచ్చ ఉందని సినిమా వెంగళప్పల్లా వెధవ్వేషాలేశావు కాదు'' తలమీద గట్టిగా మొట్టాలన్న కోరికను బలవంతంగా అణచుకుంది.

''అంతలేదు లేవోయ్! ఈ జిడ్డుమొహాన్ని నువ్వు మెచ్చుకున్నావు గానీ, అసలు నావంక కాలేజీలో కూడా ఎవరూ కన్నెత్తి చూసేవాళ్ళు కాదు'' నిజంగానే దిగులుపడిపోయాడు అర్క.

బోలెడు జాలేసింది

సునయనకి. అంతలోనే శ్రీవారి పట్ల అభిమానం కట్టలు తెంచుకుంది. ''హూ! మా ఆయన గురించి జిడ్డు మొహం! పిడతమొహం అంటూ బ్యాడ్ కామెంట్స్ చేయకు. ఐవోంట్ టాలరేటిట్! మా ఆయనెంతటి అందగాడో ఈ గుండె నడుగు...చెబుతుంది. ఆయనకున్న ఆత్మసౌందర్యం ముందు ప్రపంచంలోని ఏ వస్తువూ నిలవదు'' గర్వంగా అంటూ గుండెల్లో దాచుకుంది తృప్తిగా.

★ ★ ★

ఆరోజు ఫస్ట్..ఉదయం లేచినప్పటి నుండి సునయన మనసు మనసులో లేదు. ఏదో ఆరాటం, ఉద్వేగం ఆమెను క్షణమైనా స్థిరంగా నిలువనీయడం లేదు.

తను మధ్యతరగతికి చెందిందన్న స్పృహ ఆమెనేనాడూ వదలలేదు. తండ్రి పెంపకంలోని గొప్పతనమది. అందుకే ఎప్పుడూ ఊహా విహారాల జోలికి పోలేదు. భర్త వాళ్ళ కుటుంబం తమకన్నా ఆర్థికంగా కొంచెం తక్కువేనని తెలిసినా..భయం, బాధ కలగలేదు. భర్తది ప్రభుత్వోద్యోగం కాదని, అతనికి బాధ్యతలెక్కువని తెలిసీ బెంగటిల్లలేదు. ఎదురయ్యే ప్రతీదీ తన మంచికే నన్న ఆలోచనతో జీవితాన్ని వాస్తవంగా అనుభవించగలిగే పరిణత మనస్క ఆమె. మంచి మనసున్న ఆమెకి, అంతకంటే ఉత్తముడు, సున్నిత మనస్కుడైన అర్క భర్తగా లభించడాన్ని ప్రతిక్షణం అదృష్టంగా భావిస్తుందామె.

సంవత్సరం క్రితం అర్క చెల్లి సుకన్యకి పెళ్లి చేసెయ్యడంతో కొండంత భారం దిగిపోయిందా దంపతులకి. బాధ్యతలు పూర్తయ్యే వరకు పిల్లలొద్దనుకున్న నిర్ణయం సడలించేసెయ్యడం వారి జీవితంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. పైగా కావలసినంత ఏకాంతం కూడా తోడయ్యింది. తనూ ఓ ప్రైవేటు బడిలో పనిచేస్తూ చన్నీళ్ళకు వేన్నీళ్ళు కలుపుతూనే ఉంది సునయన.

అర్క వారం రోజుల నాడు చెప్పిన మాటలు తాను ఆమోదించకపోయినా- అతని కోరిక, ఆ కోరిక వెనుకున్న స్వర్ణలబ్ధి ఆమెను 'లాలస'ను చేయసాగాయి. ఎంత వద్దనుకున్నా ఆ రాత్రి ఆయన చెప్పిన మాటలు పదే పదే గుర్తుకొస్తున్నాయి... ఈరోజు వాటి ఫ్రీక్వెన్సీ మరీ పెరిగింది.

''సోనీ! అడ్డు చెప్పకుండా నేను చెప్పేదంతా విను'' గుసగుసగానే అన్నా, స్పష్టంగా చెప్పాడు. ప్రతీ నెలా మనం కలుసుకొనే 'తొలిరేయిన'..మెడలో నెక్లెస్, చెవులకు పట్టీలు-లోలాకులు, తలలో పాపిటబిళ్ళ, నడుముకు గొలుసు...నువ్వలంకరించుకోవాలి. అవి తప్ప నీ ఒంటి మీద మరేమీ ఉండకూడదు''

''ఛ!'' కళ్ళు విశాలం చేసింది. అంతలోనే మొహం చేతులతో కప్పుకుంది. కాని మరుక్షణం తేరుకుంది.

''అది సరే! ఇవన్నీ ఎక్కడ కొట్టుకొస్తావ్?'' మనకెలాగూ లేవు-ఉండవు-అనే నిశ్చయాభిప్రాయంతో కొంటెగా అడిగింది.

అతనూ చాలా సీరియస్‌గా ''ఈ ఫస్ట్‌కి మూడేళ్ళుగా ఆగిపోయిన బోనస్ ఇస్తున్నారు. మా మిత్రుడొకడు ఐదేళ్ళనాడు అవసరానికి తీసుకున్న డబ్బు ఇస్తానన్నాడు. మొత్తం నలభై వేల దాకా వస్తుంది. ఈ రోజే పెళ్ళి షాపులో చూశాను. అన్నీ సరిపోతున్నాయికానీ, నడుం పట్టీ...''

ఆశ్చర్యం, విస్మయం, ఆరాధన ముప్పిరిగొని ఉక్కిరి బిక్కిరి చేశాయామెను- ''ఏ పట్టీలూ అక్కరలేదు, మీ చేతులుంటాయిగా!''

''కాదు..దానికీ ఓ అయిడియా వచ్చింది. ఇద్దరికీ చెరో చైన్ కొనుక్కుందాం. ఆ రెండూ జాయింట్ చేస్తే- ఈ పిడికెడంత నడుముకి ఒకే గదా! ఆ గొలుసులు రెండూ కలుసుకొనే చోట- ఈ ముత్యం ఉంగరం వేలాడేస్తాను. అది సరిగ్గా ఇక్కడికొస్తుంది..'' అంటూ చూపుడు వేలుతో నాభి వద్ద పొడిచాడు.

నిజంగా పరిస్థితులన్నీ అనుకూలించి ఆయన తేగలడో లేదో కానీ, అంతగొప్ప ఆలోచన కలిగినందుకైనా అతన్ని పూజించాలి 'మా ఆయన బంగార'మని ఎప్పుడూ నేనంటూండే మాటని ఇలా బంగారుమయం చేసేందుకు ఆలోచి

## నిరాశ

**తమ అభిమాన తారని ఎప్పుడూ ఆనందంగా చూడాలనుకునే వారికి నిరాశ కలిగించింది బిపాషా. జిస్మ్ సినిమా తర్వాత ఎవ్వరికీ కన్పించకుండా కొన్నాళ్ళు మూడీగా ఉందీ భామ. కారణం ఏమిటంటే షూటింగ్స్‌లో యమ బిజీగా గడిపిన బిపాషా స్వల్ప అస్వస్థతకి గురైంది. ఇంతకీ ఈమెని మామూలు మనిషిని చేయడానికి ఎవరు సేవ చేశారో తెలుసా! ఇంతెవరు మన జాన్. ఇందుకోసం జాన్ చాలా కష్టపడ్డట్టున్నాడు. నర్స్‌లా ఎప్పటికప్పుడు ఈమెకి మందులవీ ఇస్తూ ఆమెని చలాకీగా మార్చాడట.**



స్తున్నాడని ఊహించనైనా లేదు.

ఈ ఆలోచనల్తో..డ్యూటీలో ఎక్కడ పొర బాట్లు చేస్తానోనన్న భయంతో, అనుమానంతో ఆమె స్కూలుకే వెళ్ళలేదు. ఉదయమే ఫోన్ చేసి, ఒంట్లో నలతగా ఉందని, రాలేనని ప్రిన్సిపాల్‌కి చెప్పేసింది.

★ ★ ★

అందరూ వెళ్ళినా తన సీట్లోంచి లేవలేకపోయాడు అర్క.

అటెండర్ బలవంతం మీద లేవక తప్పలేదు. కొద్దిసేపు తటపటాయించి, చివరకు బాలాజీ జూవెలర్స్ వైపు అడుగువేశాడు యాంత్రికంగా. అనుకున్న దానికంటే కొంత తక్కువ ఖర్చులోనే కోరుకున్న నగలన్నీ కొనుక్కుని, తియ్యని పుల్లారెడ్డి మిఠాయిలతో ఇల్లు చేరుకున్నాడు.

సునయన గుమ్మంలోనే ఎదురొచ్చింది, మొహం నిండా ఆనందం రేకులు విచ్చుకుంటుండగా, భార్య ఎదురురాగానే అంతసేపటి నిరుత్సాహం తొలగిపోయింది అర్కకి. బ్యాగ్ అందిస్తూ చెప్పాడు. ''నగలు నేనే స్వయంగా అలంకరించాలి అప్పటిదాకా నువ్వు చూడగూడదు'' కండిషన్ చెప్పి, బాత్రూంలోకి దూరాడు. అప్పుడు సమయం ఏడున్నరయ్యింది.

అరగంటలో స్నానం ముగించేశాడు. అప్పటికే వంట పూర్తి చేసిన సునయన తనూ స్నానానికెళ్ళింది.

స్నానం తర్వాత ఫ్యాన్ గాలి ఒంటికి ఏసీ అనుభూతిని అందిస్తుంటే టీవీలో కనిపించే బొమ్మలు చూస్తున్నాడు అర్క కాని, అవి మెదడు దాకా చేరడం లేదు. అంతలో సునయన ప్రత్యక్షమయ్యింది.

మొహం మీద అక్కడక్కడా జారుతున్న ముత్యాల్లాంటి నీరు; నిగనిగలాడుతున్న ఒళ్ళు; శరీరం తడి ఆరకముందే చుట్టుకున్న కోక; ఇన్నర్ వేర్ లేని జాకెట్‌లో నుంచి రెచ్చగొడ్తున్న అందాలతోపాటు, ఏదో పర్‌ఫ్యూమ్ గదినిండా అలుముకుంది. దివినుండి భువికేతెంచిన అప్సరసలా వుంది.

ఒక్కసారి తనను తాను నమ్మలేకపోయాడు ఆర్క.

అందానికి మూడో వంతు బలం ఆరోగ్యం-మరో మూడో వంతు ఆనందం- మిగతా భాగం సహజ సౌందర్యం. మూడూ సమపాళ్ళలో నున్న అర్ధాంగిని కళ్ళార్పడం కూడా మరచిపోయి చూస్తుంటే....సిగ్గుపడిపోయింది ఆమె.

నెమ్మదిగా గొంతుగ్గాచొని, అతని మోకాలి మీద గెడ్డమానించి, చిలిపిగా కళ్ళలోకి చూసింది. ''ఏంటలా చూస్తున్నావ్?''

''ఈ పూట భోజనం వాయిదా'' చటుక్కున అనేసి అంతకంటే వేగంగా ఆమె మొహాన్ని తన చేతుల్లోకి తీసుకోబోయాడు.

''అబ్బా! ఆశ! ఈరోజు కార్యక్రమమంతా మరచిపోయావా? ఆ మాత్రం నిగ్రహం లేకుంటే ఎలా బాబూ!'' అంటూ సున్నితంగా తప్పించుకొని, వంటింటి వైపు దారితీసింది.

ఆమె వెనకే తాళం వేస్తూ కదులుతున్న ఆ సమ్మోహనమైన వాల్జడ నేపథ్యమైన సౌందర్యాన్నే చూస్తూ మంత్ర ముగ్ధుడిలా అనుసరించాడు.

★ ★ ★

పడకగది తొలిరేయిని తలపించేలా ముస్తాబయింది. లేత పసుపు పచ్చ రంగు బల్బు తన కాంతిని సిగ్గుపడుతూ పరుస్తోంది. గడియారంలోని రెండు ముళ్ళూ పదిగాకుండానే కౌగిలించుకున్నాయి. అదే ఆదర్శమైంది ఆ దంపతులకు. సిగ్గుపడుతూ..మొహమాట పడుతూనే ఆయన చెప్పినట్టూ వినసాగింది సునయన.

నిముషాలు సెకన్లయ్యాయి. సెకన్లు పోటీ గుర్రాల్లా పరిగెత్తుతున్నాయి. అనుకున్న విధంగానే ఆమెను అలంకరించుకున్నాడు అర్క. వాస్తవం కలకన్నా అద్భుతంగా ఉంది. ఆ అదృష్టానికి తనను తాను అభినందించుకుంటూ మెల్లమెల్లగా..ముద్దుల ముద్రలేస్తుంటే- సిగ్గుతో-మరేమీ కప్పుకునే వీలులేక అతడ్నే దుప్పటి చేసుకోసాగింది ఆమె.

కాని...ఏదో అపశృతి, అతని వేడి సడెన్‌గా తగ్గిపోయింది, గుండె కొట్టుకోవడం మందగించింది. అది గ్రహించడానికి ఆమెకెక్కువ సమయం పట్టలేదు.

మొహం పూర్తిగా పాలిపోయింది. తలెత్తుకోలేక బెడ్‌మీద అలాగే పడిపోయి దిండులో తలదాచుకున్నాడు.

''ఏవండీ!'' తలలోకి వేళ్ళు పోనిస్తూ మృదువుగా పిలిచింది.

''...'' ఏదో తెలియని జడత్వం అతన్ని శాసిస్తోంది. ఆమె మెల్లగా చెప్పుకుపోతోంది-''ఉదయం మీరు ఆఫీసుకెళ్ళాక సుకన్య ఇంటి కొచ్చింది.''

ఉన్నచోటే అతను ఉలిక్కిపడ్డాడు. చెవులు రిక్కించి వినసాగాడు.

''వాళ్ళాయన ఉద్యోగంలో చేరేందుకు పదిహేను వేలు తక్కువ పడుతున్నాయని, అర్జెంటుగా కావాలని, మీకు ఫోన్ చేసింది ఇక్కడి నుండే. మీరు వీలుకాదన్నారట. దిగాలుగా వెళ్ళిపోవడానికి సిద్ధమైతే..'' ఆపై చెప్పాలా, వద్దా అన్నట్లు ఆగిపోయింది.

అతను ఇటు తిరిగాడు. ఆశ్చర్యంగా, ఉత్కంఠగా భార్య వంక చూడసాగాడు.

''మీకు తెలియకుండా ఓ పని చేశాను. కోప్పడరనే నమ్మకంతో..'' అతని కళ్ళలోకి చూసింది.


చెప్పమన్నట్టు చూశాడు అర్క. ఇంతకు ముందటి డిప్రెషన్ అతని మొహంలో లేదు. ''నా గాజులూ, తాడూ అమ్మేసి..'' భయం భయంగా చూసింది భర్తను-సునయన. ఆపై చెప్పకుండానే విషయం అర్థమయ్యిందతనికి.

''సోనీ!'' ఆప్యాయంగా అక్కున జేర్చుకున్నాడు భార్యను అర్క.

''సుకన్యంటే మీరు ప్రాణం పెడతారు. మీ చెల్లికోసం ఏమైనా త్యాగం చేస్తారని నాకు తెలుసు. మీమీద ఎంతో ఆశతో ఇంటికొస్తే ఆమెను నిరాశకు లోను జేశారు. అందుకు కారణం నేనే కదా!'' అర్క కళ్ళలోకి చూసింది.

అతని కళ్ళలో నిండిన నీళ్ళలో ఆమె పట్ల గల ఆరాధన ప్రతిఫలిస్తోంది.

''మనదేముందండీ..ఎలాగో స్థిరపడ్డవాళ్ళం. పాపం! వాళ్ళిప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నారు. ఈ ఉద్యోగం తప్పిపోతే ఎంత కష్టం. నిజం చెప్పండి! మీ చెల్లికి సాయం చేయలేకపోయాననే అపరాధ భావంతో మీరు బాధపడ్తున్నారు కదూ!''




కళ్ళు నీటిని వర్షిస్తుండగా సునయనను గట్టిగా హృదయానికి హత్తుకున్నాడు అర్క.

''సోనీ! యు ఆర్ మై గాడెస్! రియల్లీ అయ్ లవ్ యూ! అయ్ వర్షిప్ యూ! అయ్..''

ఆమె పెదవులు అతన్ని మాట్లాడనీయలేదు. మళ్ళీ అతను సూర్యప్రతాపంతో వెలిగిపోసాగాడు. కమలంలా ఆమె హృదయం వికసించింది. ఆమె ఆత్మ సౌందర్య దర్శనంతో అతడు సర్వం మరచిపోయాడు.

☆